కెనటిక్ గ్రీన్ షోరూం ప్రారంభం



షోరూంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి



షోరూం అధినేతలను అభినందిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

తిరుపతి కల్చరల్: రేణిగుంట రోడ్డులో అంకుర హాస్పిటల్ ఎదురుగా విజన్ ఆటో మొబైల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కెనటిక్ గ్రీన్ ఎలక్ట్రికల్ టూవీలర్, త్రీ వీలర్ వెహికల్స్ షోరూంను గురువారం ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పొల్యూషన్ తగ్గించే ఎలక్ట్రికల్ వెహికల్స్ వాడకం పెరగాలన్నారు. షోరూం మేనేజింగ్ డైరెక్టర్ కాపిరెడ్డి జయచంద్రారెడ్డిని అభినందించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యంపు మధుసూదన్‌రెడ్డి, మేయర్ శిరీష, డెప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డి షోరూం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, కాపిరెడ్డి రమేష్‌రెడ్డి, డాక్టర్లు హేమకుమార్‌రెడ్డి, హరిబాబు, కైనటిక్ గ్రీన్ కంపెనీ రీజనల్ మేనేజర్ జమీర్, స్టేట్ హెడ్ జగన్, విజన్ ఆటో మొబైల్స్ సీఈవో రమేష్, సీనియర్ మేనేజర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

రమాదేవిలో రైల్వే ఉద్యోగులకు నగదు రహిత వైద్యం



తిరుపతి తుడా: తిరుపతిలోని రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రైల్వే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు నగదు రహిత వైద్య సేవలను శుక్రవారం నుంచి అందించనున్నట్లు డైరెక్టర్ డాక్టర్ డీబీ శశిధర్ రెడ్డి తెలిపారు. ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ అత్యవసర వైద్య సేవలు, ప్రమాదాలు, ట్రామాకేర్, న్యూరో సర్జరీ, న్యూరాలజీ, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, పల్మనాలజీ, ఈఎన్‌టీ తదితర విభాగాల్లో నగదు రహిత వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. ఎంఆర్ఐ, సీటీ, ఎక్స్‌రే, వివిధ రక్త పరీక్షలు సైతం నగదు రహితంగానే అందిస్తామని వెల్లడించారు. రైల్వే హెల్త్ కార్డులు ఉన్న ఉద్యోగులు సేవలను ఉచితంగా పొందవచ్చన్నారు.

పల్లె సంస్కృతికి పట్టాభిషేకం

- జనం మెచ్చిన సేవకుడు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి
- సంపూర్ణ ప్రజామద్దతు సీఎం జగనన్నకే
- గడప గడపకు మహా పాద యాత్రలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



కొటబైలు పంచాయతీలో ఆశేష జనవాహిని మధ్య మోహిత్‌రెడ్డి పాదయాత్ర



మహిళలతో మాట్లాడుతున్న మోహిత్‌రెడ్డి

భాకరాపేట : జనం మెచ్చిన ప్రజాసేవకుడు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అని, ఆయన చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో పల్లె సంస్కృతికి పట్టాభిషేకం చేశాని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. చిన్నగొట్టిగల్లు మండలం రంగన్నగారిగడ్డ, కొటబైలు పంచాయతీలలో గురువారం జరిగిన గడపగడపకు మహా పాద యాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగా రంగన్నగారిగడ్డ పంచాయతీలో పెద్దపల్లె, హరిజనవాడ, గువ్వలవారిపల్లె, పిచ్చిగుంట్లవారిపల్లె, తొగటపల్లె గ్రామాలతోపాటు కొటబైలు పంచాయతీలో నల్ల ఓబులవారిపల్లె, బత్తినవారిపల్లె, చెరుకువారిపల్లె, సాయిబూలపల్లె, గుల్లావాండ్లపల్లె, చెన్నారెడ్డిగారిపల్లిలో గడపగడపకూ వెళ్లి స్థానికులను పలకరించారు. సమస్యలు అడిగితెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించారు. కొటబైలు పంచాయతీలో వర్షం సైతం లెక్క చేయకుండా పాదయాత్ర కొనసాగించారు.

మళ్లీ జగనన్నను సీఎంను చేద్దాం

ఏ రాజకీయ పార్టీకి లభించని ప్రజామద్దతు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి లభించిందని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. 2024 ఎన్నికల్లో తిరిగి సీఎం జగనన్న ప్రభుత్వం ఏర్పాటుతో నిర్విఘ్నంగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ప్రస్తుతం మెరుగైన వైద్య సేవలందించేందుకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రంగన్నగారిగడ్డ పంచాయతీ పరిధిలో రూ.2.7 కోట్లతో, కొటబైలు పంచాయతీలో రూ.6.6 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు వెల్లడించారు. పాదయాత్రలో ఎంపీపీ యుగంధర్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి, జెడ్పీటీసీ స్వరూప, పార్టీ డివిజన్ అధ్యక్షుడు అక్బర్, రంగన్నగారిగడ్డ, కోటబైలు సర్పంచ్‌లు యువజ్యోతి, రెడ్డెమ్మ, ఎంపీటీసీ నిర్మల, ఉప సర్పంచ్ కిషోర్‌చైతన్యరెడ్డి, పార్టీ నాయకులు మదనమోహనరెడ్డి, సిద్ధరామిరెడ్డి, రామ్మూర్తి, ఉప సర్పంచ్ మాబూసాహెబ్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, హేమందర్ రెడ్డి, పార్టీ నాయకులు మహేందర్‌రెడ్డి, చెంగల్‌రెడ్డి, చలపతి, రఫీఖాన్, సచివాలయ కన్వీనర్‌లు ఖాదర్‌బాషా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.63,430
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,696
వెండి:	
హోల్‌సేల్ ధర (కిలో)	రూ.78,500
రిటైల్ వెండి గ్రాము	రూ.80.50

ఘనంగా వెంగమాంబ జయంతి

తిరుమల: మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 293వ జయంతిని పురస్కరించుకుని తిరుమలలోని వెంగమాంబ బృందావనంలో గురువారం సాయంత్రం టీటీడీ అధికారులు పుష్పాంజలి సమర్పించారు. శ్రీవారిపై భక్తివిశ్వాసాలు ప్రదర్శించిన వెంగమాంబ 1730లో జన్మించారు. 1817లో సజీవ సమాధి చెందారు. తిరుమలలో అన్నదానాన్ని ప్రారంభించినందుకు గుర్తుగా వెంగమాంబ పేరు మీదుగా మాతృశ్రీ అనే పదం చేరింది. అన్నమాచార్య సంచాలకులు డాక్టర్ విభీషణశర్మ, వెంగమాంబ వంశీయులు పాల్గొన్నారు.

30 మండపాల్లో కొలువైన గంగమ్మ



గంగమ్మకు పూజ చేస్తున్న ఎమ్మెల్యే భూమన

తిరుపతి కల్చరల్: తాతయ్యగుంట గంగమ్మ జాతర సందర్భంగా తిరుపతి నగరమంతా 30 మండపాల్లో అమ్మవారి విగ్రహాలను కొలువుతీర్చారు. ఇప్పటికే 15 విగ్రహాలను ఆవిష్కరించారు. గురువారం గిరిపురం, రుయా ఆసుపత్రి, చెన్నారెడ్డి కాలనీ, పసుపర్తి సూపర్ మార్కెట్, స్కావెంజర్స్ కాలనీ, శివజ్యోతినగర్, జీవకోన, రాఘవేంద్ర నగర్, టీఎస్ పాళెం, సమవాయి మార్గ్, డీబీఆర్ రోడ్డు, లక్ష్మీపురం, దాసరి మఠం, సత్యనారాయణపురం ప్రాంతాల్లో విగ్రహాలను ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ఆవిష్కరించి పూజలు చేశారు. పసుపర్తి సూపర్ మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన గంగమ్మ విగ్రహం ఆవిష్కరణలో హాజరైన ముస్లింలకు ఎమ్మెల్యే తిలకం దిద్ది అమ్మవారికి హారతులు సమర్పింపజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 10 నుంచి 16వ తేదీ వరకు గంగమ్మ జాతరను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గంగమ్మ ఆలయ చైర్మన్ కట్టా గోపీయాదవ్, రుయా వద్ద డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీహరి, బండ్ల చంద్రశేఖర్ రాయల్, ఎస్.ఖాదర్‌బాషా, బొగ్గుల వెంకటేష్, అనీష్ రాయల్, కోటేశ్వరమ్మ, రమణ, తలారి రాజేంద్ర, ప్రసాద్, బోకం అనిల్‌కుమార్, తిరుమలరెడ్డి, మునిరెడ్డి, వెంకటేష్ రాయల్, రుయా సూపరింటెండెంట్ నాగమునీంద్రుడు, డాక్టర్లు సుబ్బారావు, సురేష్ రెడ్డి, కిరీటి, యువ అన్వేష్ రెడ్డి, యూనియన్ నాయకులు రాజా నైనార్ వరప్రసాద్ పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు ఐటీ రంగంలో శిక్షణ

తిరుపతి అర్బన్ : ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులకు హెచ్‌సీఎల్-టెక్ బీ ద్వారా ఐటీ రంగంలో శిక్షణ, ఉపాధి కల్పించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్యాంమోహన్ తెలిపారు. ఇంటర్‌లో 2021-22 లో 60 శాతం, 2023 లో 75 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులని తెలిపారు. అభ్యర్థులు http://bit.y/techbee22 లింక్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలన్నారు. 6వ తేదీ ఉదయం 9 గంటలకు ఎయిర్‌బైపాస్‌రోడ్డు, న్యూబాలాజీ కాలనీలోని ఎస్‌డీహెచ్ఆర్ డిగ్రీ కళాశాలలో హెచ్‌సీఎల్-టెక్ బీ ఆన్‌లైన్ పరీక్ష ఉంటుందని, స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా చేసుకోవచ్చని తెలిపారు. వివరాలకు 9032697478, 7675827308, 8074919939, 9963859160లో సంప్రదించాలని ఆయన సూచించారు.

గంగమ్మకు చెవిరెడ్డి సారె



ఏ.రంగంపేటలో గంగమ్మ సేవలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

చంద్రగిరి(తిరుపతి రూరల్): చంద్రగిరి మండలం ఏ.రంగంపేటలో గురువారం గంగ జాతర వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం అమ్మవారి ప్రతిమను తయారుచేసి నడి వీధిలో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. ఎగవూరు, దిగవూరులో రెండు చోట్ల గంగమ్మ ప్రతిమలు ఏర్పాటుచేసి భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మంగళవాయిద్యాలు, మేళతాళాలతో ఊరేగింపుగా సారెను తీసుకుని రెండు గ్రామాలకు వెళ్లి గంగమ్మలకు సమర్పించారు.

దిశా పోలీస్ స్టేషన్ డీఎస్పీగా కాటంరాజు



తిరుపతి క్రైమ్: తిరుపతి దిశా పోలీస్ స్టేషన్ డీఎస్పీగా కాటమరాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన తిరుపతి ట్రాఫిక్ డీఎస్పీగా పనిచేస్తూ బదిలీపై దిశా పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. గతంలో మహిళా పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన అనుభవం ఉంది. సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన దిశా వ్యవస్థను మరింత ముందుకు తీసుకెళ్తానన్నారు.

న్యాయమూర్తి బాధ్యతల స్వీకరణ

తిరుపతి లీగల్: తిరుపతి మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా సీకేవీ సత్యకాంత్ కుమార్ గురువారం స్థానిక 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సరిత నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఆయన తూర్పుగోదావరి జిల్లా కాకినాడ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తూ బదిలీపై తిరుపతికి వచ్చారు.

వేగంగా వచ్చి బస్సులను ఢీకొట్టిన లారీ

చంద్రగిరి(తిరుపతి రూరల్): చంద్రగిరి మండలం, అగరాల జాతీయ రహదారిపై గురువారం ఆగి ఉన్న బస్సును లారీ ఢీకొనడంతో ఐదుగురు గాయపడ్డారు. అసోం నుంచి కేరళకు వెళుతున్న ప్రైవేట్ బస్సు అగరాల వద్ద రోడ్డు పక్కన ఆగింది. అదే సమయంలో తిరుపతి నుంచి చిత్తూరు వైపు వెళుతున్న లారీ బస్సును ఢీకొంది. ఆ బస్సు మరో లారీని ఢీకొంది. దీంతో అసోంకు చెందిన రంజనాబేగం, ఇక్బాల్ హుస్సేన్, మరో ముగ్గురికి గాయాలయ్యాయి.

ఉద్యోగ సంఘం నేత ఆరూరు కుప్పయ్య మృతి



తిరుపతి కల్చరల్: ఫోర్త్ క్లాస్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్, చెన్నారెడ్డి కాలనీ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు చెన్నారెడ్డి కాలనీకి చెందిన ఆరూరు కుప్పయ్య గురువారం మృతి చెందారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన మృతికి పలువురు ప్రముఖులు సంతాపాన్ని తెలిపారు.

వైభవంగా చిన్న కొట్టాయి ఉత్సవం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో చిన్నకొట్టాయి ఉత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఆలయ అలంకార మండపంలో స్వామి,అమ్మవార్లకు పూజలు నిర్వహించి, అనంతరం ఊరేగింపుగా ఆలయ ఆవరణంలోని పగడ చెట్టు వద్దకు తీసుకువచ్చారు. అక్కడ అభిషేక, పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను ఆలయంలో ఊరేగించారు. ఆలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు.

నిరంతరం యజ్ఞయాగాదులు, వ్రతాలు

తిరుపతి తుడా: లోక క్షేమం కోసం టీటీడీ ఆధ్వర్యంలో వేద విశ్వవిద్యాలయంలో ఇక 365 రోజులూ యజ్ఞ యాగాదులు, వ్రతాలను నిర్వహించాలని నిర్ణయించినట్లు జేఈవో సదా భార్గవి తెలిపారు. ఆమె గురువారం శ్రీ వెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం, మ్యాన్ స్క్రిప్ట్స్ ప్రాజెక్ట్ ప్రగతిపై అధికారులతో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ యజ్ఞ యాగాదులు, వ్రతాల కోసం యజ్ఞ శాలలు, హోమ గుండాలతోపాటు 150 మంది భక్తులు కూర్చునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమాలన్నీ ఎస్వీబీసీ ద్వారా ప్రసారం చేసేలా చూడాలని ఆదేశించారు. వేద వర్సిటీకి న్యాక్ గుర్తింపు ప్రక్రియ, జాతీయ విద్యావిధానం అమలు, సిలబస్ తయారీ తదితరాలు వేసవి సెలవులు ముగిసేలోగా పూర్తి చేయాలన్నారు.

ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం

తిరుపతి తుడా: ప్లాస్టిక్ వినియోగంపై ఉక్కుపాదం మోపుతున్నట్టు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డి.హరిత హెచ్చరించారు. ఆమె గురువారం ప్లాస్టిక్ రహిత తిరుపతిపై హెల్త్ ఆఫీసర్ హరికృష్ణ, ప్రజా ఆరోగ్య సిబ్బందితో సమీక్షించారు. నిషేధిత ప్లాస్టిక్ విక్రయాలపై కొరడా ఝుళిపించాలని ఆదేశించారు. దుకాణాలు, వ్యాపార కేంద్రాలు, ప్రొవిజన్స్, టిఫిన్ సెంటర్లపై తనిఖీలు చేపట్టాలని సూచించారు. వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు. శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు పాల్గొన్నారు.

61 మిలటరీ మద్యం బాటిళ్లు స్వాధీనం

తిరుపతి క్రైమ్: తిరుపతి నగరం కుమ్మరితోపులో అక్రమంగా నిలువ ఉంచిన 61 మిలటరీ మద్యం బాటిళ్లను సీజ్ చేసినట్టు ఎక్సైజ్ సీఐ తిరుపతయ్య తెలిపారు. ముందుగా అందిన సమాచారం మేరకు గురువారం కుమ్మరితోపులోని శ్రీనివాస్ ఇంటిలో తనిఖీలు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా 61 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. దీని విలువ సుమారు రూ.78,000 ఉంటుందన్నారు.

వ్యక్తి ఆత్మహత్య



చంద్ర మోహన్ రెడ్డి

తిరుపతి క్రైం: నగరంలోని ఎస్‌బీఐ కాలనీలో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న విషయం గురువారం వెలుగుచూసింది. ఈస్ట్ ఎస్ఐ నాగేంద్ర కథనం మేరకు.. చంద్ర మోహన్ రెడ్డి (52) కొంతకాలంగా మద్యానికి బానిసై భార్యతో గొడవ పడేవాడు. బుధవారం ఎవరూ లేని సమయంలో తీవ్ర మనస్తాపం చెంది ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈస్ట్ ఎస్ఐ నాగేంద్ర కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- రూ.35 లక్షల సొత్తు స్వాధీనం
- తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి



నిందితులను చూపిస్తున్న ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి

తిరుపతి క్రైమ్: తిరుపతి నగరంలో చోరీలకు పాల్పడే నలుగురు అంతర్రాష్ట్ర దొంగలను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆయన గురువారం ఎస్పీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కర్ణాటకకు చెందిన కృష్ణప్ప రాజేష్(20), చిత్తూరుకు చెందిన ఎం.భానుప్రకాష్ అలియాస్ భాను (23), తిరుపతికి చెందిన డి.చందు(24), సత్యసాయి జిల్లాకు చెందిన ఎస్.రామాంజనేయులు అలియాస్ సాయిరాం(24) ముఠాగా ఏర్పడి బుధవారం సాయంత్రం ఆటోనగర్ బస్టాప్ వద్ద అనుమానాస్పదంగా కనిపించగా సీఐ అబ్బన్న, ఎస్ఐ నరసింహారావు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. వారి నుంచి 870 గ్రాముల బంగారు స్వాధీనం చేసుకున్నారని, వాటి విలువ సుమారు రూ.35 లక్షలు ఉంటుందన్నారు. దుండగులు నగరంలో రాత్రి సమయంలో తాళం వేసిన ఇళ్లను గుర్తించి పగలు రెక్కీ నిర్వహిస్తారు. రాత్రి ఇంట్లోకి ప్రవేశించి చోరీకలు పాల్పడేవారని తెలిపారు. వీరిపై అలిపిరి పోలీస్ స్టేషన్లో 3 కేసులు, చంద్రగిరి పోలీస్ స్టేషన్లో ఒక కేసు నమోదు అయిందన్నారు. వీరిపై పీడీ యాక్ట్ కేసు కూడా నమోదైందని చెప్పారు. ఈ కేసును ఛేదించడంలో ఈస్ట్ సబ్ డివిజనల్ డీఎస్పీ సురేందర్ రెడ్డి, సీఐ అబ్బన్న, ఎస్ఐలు ఎంతగానో కృషి చేశారన్నారు. సమావేశంలో ఏఎస్పీలు కులశేఖర్, విమలకుమారి ఉన్నారు.

కమిషనర్ బంగ్లా నిర్మాణానికి భూమిపూజ



బంగ్లా నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భూమన, డిప్యూటీ మేయర్లు ముద్రనారాయణ, భూమన అభినయ్‌రెడ్డి, కమిషనర్ హరిత

తిరుపతి తుడా: ఎస్వీ యూనివర్సిటీ ప్రాంగణంలోని నగరపాలక సంస్థకు చెందిన స్థలంలో గురువారం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బంగ్లా నిర్మాణానికి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.1. 50 కోట్లతో నగరపాలక సంస్థ కమిషనర్ బంగ్లాను నిర్మిస్తున్నట్టు తెలిపారు. తిరుపతి నగర వ్యాప్తంగా ఈ ఏడాది పొడవునా మరింత అభివృద్ధి పనులు కొనసాగుతాయన్నారు. గత కౌన్సిల్లో తీసుకున్న నిర్ణయాల మేరకు ప్రతి వార్డులోనూ అభివృద్ధి పనులు కొనసాగుతాయన్నారు. కమిషనర్ డి.హరిత మాట్లాడుతూ కమిషనర్‌కు బంగ్లా లేకపోవడం ఇబ్బందిగా ఉందని తెలిపారు. ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, మేయర్ శిరీష చొరవతో కమిషనర్‌కు శాశ్వత బంగ్లా నిర్మిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, భూమన అభినయ్ రెడ్డి, కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, అదనపు కమిషనర్ సునీత, ఎస్‌ఐ మోహన్, హెల్త్ ఆఫీసర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన పథకానికి రూ.10 లక్షల విరాళం



తిరుమల: టీటీడీ అన్నదాన పథకానికి తిరుమల దుకాణదారులు రూ.10 లక్షలు విరాళాన్ని ఈవో ధర్మారెడ్డికి అందజేశారు. తిరుమలకు వెళ్లే ఏడో మైలు ఆంజనేయస్వామి ఆలయం వద్ద దుకాణదారులు 2014 వరకు అన్నదానం నిర్వహించేవారు. అది ఆగిపోవడంతో అన్నదానం చేసే డబ్బులను గురువారం దుకాణదారులు రఘు, మునికృష్ణ తదితరులు ఈవో ధర్మారెడ్డికి అందజేశారు.

తిరువణ్ణామలైకి ప్రతిరోజూ బస్సు

తిరుపతి అర్బన్: తిరుపతి నుంచి తిరువణ్ణామలైకి భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రతిరోజూ బస్సు నడిపేలా చర్యలు తీసుకుంటామని తిరుపతి జిల్లా ప్రజా రవాణా శాఖాధికారి చెంగల్‌రెడ్డి తెలిపారు. పౌర్ణమి సందర్భంగా తిరుపతి నుంచి తిరువణ్ణామలై గిరి ప్రదర్శనకు ఆర్టీసీ బస్సులో వెళ్లే ప్రయాణికులకు ఆయన గురువారం పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. అధికారులు మురళీకృష్ణ, జగదీశ్వర్‌రెడ్డి, రామచంద్రనాయుడు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా అంకురార్పణ

తిరుపతి కల్చరల్: కపిలేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం జరుగనున్న పత్ర పుష్పయాగానికి గురువారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, నవకలశ స్థాపన చేశారు. శుక్రవారం ఉదయం 7.30 నుంచి 9.30 గంటల వరకు సోమస్కందమూర్తి, కామాక్షి అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. 10 నుంచి 12 గంటల వరకు పత్రపుష్పయాగ మహోత్సవంలో భాగంగా వివిధ రకాల పుష్పాలు, పత్రాలతో అభిషేకం నిర్వహిస్తారు. సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు స్వామివారి తిరువీధి ఉత్సవం జరుగనుంది.

వెంగమాంబ సాహిత్యంతో ఆధ్యాత్మిక భావాలు

తిరుపతి కల్చరల్: శ్రీవారి భక్తురాలు వెంగమాంబ తన సాహిత్యం ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక భావాలను విస్తరింపజేశారని పద్మావతి మహిళా వర్సిటీ ఆచార్యులు యువశ్రీ తెలిపారు. అన్నమాచార్య కళామందిరంలో గురువారం వెంగమాంబ జయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాహితీ సదస్సులో ఆచార్య యువశ్రీ మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ - జీవన గానం అనే అంశంపై ప్రసంగించారు. ప్రతి స్త్రీ వెంగమాంబ తత్వాన్ని అలవర్చుకుంటే సమస్యలను అధిగమించవచ్చని తెలిపారు. సొరకాయల కృష్ణారెడ్డి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ- దాన శాసనాలు అనే అంశంపై మాట్లాడారు. ఎస్వీ మ్యూజియం ఎస్‌డీవో కృష్ణారెడ్డి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ -సాహిత్యం -ప్రత్యేకత అనే అంశంపై ప్రసంగించారు.

ఇద్దరికి గాయాలు

పాకాల: మండలంలోని గుండ్లగుట్టపల్లి వద్ద గురువారం కారు, బస్సు ఢీకొనడంతో ఇద్దరు గాయపడ్డారు. పులిచెర్ల నుంచి కాణిపాకం వెళ్లి దర్శనం చేసుకుని తిరిగి వస్తుండగా గుండ్లగుట్టపల్లి వద్ద ప్రమాదం జరిగింది. కారులో ఉన్న ఇద్దరికి గాయాలయ్యాయి.